TELTEL/2023/90455

మన

# ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

TV 4 తెలుగు


రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 99 శనివారం ఫిబ్రవరి1 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## ఎల్లమ్మ ను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి// చేగుంట:మాఘ అమావాస్య పురస్కరించుకొని చేగుంట మండల పరిదిలోని కర్ణాలపల్లి గ్రామం లో ఉన్నటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి,,శ్రీ రేణుక మత భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నరు వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువ కప్పి సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్, సంద్రుగు శ్రీకాంత్, వెంగళరావు, బాలిరెడ్డి, మోహన్ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు రామా గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారులి డి. వెంకటేశ్వర్లు, ( ఎస్సై సిసి ఆర్బి) సిహెచ్. లింగయ్య ( ఎస్సై సిసిఆర్బి ) ఎం ఎ.రావుఫ్, ,( ఎస్సై సి సి టి సి) కె.వి.కృష్ణ రావు, ఎస్సై పిసిఆర్.బి. మంగయ్య,,,( ఆర్ఎస్ఐ) జె. మురలి కృష్ణ, ఏ ఎస్సై (సిసిఆర్బి,) ఎ. బాబు, ఎ ఎస్సై త్రీ టౌన్ పిఎస్ ఆర్. నాగేశ్వర్ రావు, ఎఆర్ ఎస్సైఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, వైరా ఏసీపీ రహెమాన్, ఎఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు,పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంతులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



-అల్లాదుర్గ్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి

మనప్రజాప్రతినిధి//ఆందోల్:మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన అల్లాదుర్గ్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడుతూ ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు రాస్తున్న మన ప్రజా ప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న మన ప్రజా ప్రతినిధి పత్రిక ముందు దూసుకుపోతున్న పత్రిక అని అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆందోల్ నియోజకవర్గం రాజ్ కుమార్, రఘుపతి, భూమయ్య, కృష్ణ, పాల్గొన్నారు

## ప్రతి వాహన డ్రైవరు రోడ్డు భద్రత పాటించాలి




సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: సత్తుపల్లిలో రోడ్డు భద్రత అవగాహన ప్రదర్శన నిర్వహించారు.ఈ రోజు తో ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు..రోడ్డు భద్రత అందరి బాధ్యతగా భావించి ప్రతి వాహన డ్రైవర్ తమ వంతు బాధ్యతగా నియమాలు పాటించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరిగాయి. శుక్రవారం సత్తుపల్లిలో పెద్ద ఎత్తున ముగింపు కార్యక్రమం జరిగింది. రవాణా శాఖ ,పోలీస్, ఆర్టీసీ , గంగారం 15వ బెటాలియన్ పోలీసులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎం వి ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలు అమలు అనేది రవాణ , పోలీస్ శాఖల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. సత్తుపల్లి ఎస్సై రఘు మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.సహాయం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారుప్రైవేట్ పాఠశాలల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, ఆ సంఘ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచించారు.పోలీస్ బెటాలియన్ అధికారులు భాస్కర్, సునీల్ కుమార్ , తిరుపతి మాట్లాడుతూ సెల్ఫోన్లో మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల లో మాక్ పోలింగ్



-ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్

మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయి పేట్ ప్రభుత్వ పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ హాజరయ్యారు, ముందుగా పాఠశాలలో ఉన్నటువంటి హాజరు పట్టికను, విద్యార్థులకు అందించే వంట సామాగ్రిలను మండల విద్యాధికారి నీరజ తో తనిఖీ చేశారు, అనంతరం పాఠశాలలు జరుగుతున్న వంటి మాక్ పోలింగ్ సరళిని, ఓటర్ అభ్యర్థి నుండి, ఏజెంట్, ప్రొసీడింగ్ ఆఫీసర్ వరకు నిర్వహించిన విద్యార్థులను, అభినందించి, జిల్లా విద్యాధికారికి తనకు



కేటాయించిన బూత్ లో విద్యాధికారి ఓటు వేశారు ఈ కార్యక్రమం మండల విద్యాధికారి, నీరజ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్న రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అమర్ సేన రెడ్డి, యూనియన్ నాయకులు, వెంకట్ రామ్ రెడ్డి, చల్ల లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధా తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్నజీయర్ స్వామి



మనప్రజాప్రతినిది//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గల ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు, గురువారం రాత్రి జరిగిన వేడుకల్లో త్రిదండి చిన్న జీయర్ స్వామి పాల్గొన్నారు, స్వామివారిని ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం చిన జీయర్ స్వామి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రవచనాలు వినిపించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పూర్తిస్థాయిలో సెలవు దినం ప్రకటించాలి



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:-నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ లంబాడా గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సెలవు దినం ప్రకటించాలని ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కీసరలోని స్థానిక కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత రవి రాజ్ రాథోడ్ వహించారు. ఈ సమావేశంలో రవి రాజ్ రాథోడ్ ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న 12 కోట్ల బంజారా లు మాట్లాడే గోర్బోలి భాషను రాజ్యాంగం లోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టి లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి రాష్ట్రంలో 40 స్థానాలలో లంబాడా గిరిజనుల ఓట్లతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడా గిరిజనులకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వకపోవడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం తండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్, నాయకులు కాశీనాథ్ రాథోడ్, బుక్య శ్రీనివాస్, జరుపుల హరి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన సత్కారం





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ వార్డులో మురికివాడలో నివసిస్తున్న పాపయ్య నగర్ కాలనీ వాసులకు సీసీ రోడ్లు తాగునీరు కరెంటు స్తంభాలు వాటర్ ప్లాంట్ గుడి నిర్మాణం అన్ని విధాలుగా మా కాలనీవాసులన్నీ ఆదుకున్నారని కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఐదేండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉండి ప్రజలకు ఎన్నో సేవలు అందించానన్నారు. మధ్యలో మాయదారి మహమ్మారి కరోనా వచ్చికరోనాను లెక్కచేయకుండా కష్టపడి పనిచేశానని గుర్తు చేశారు పదవి విరమణ ఉంటుంది తప్ప ప్రజాసేవకు విరమణ ఉండదని కాలనీవాసులకు సూచించారు కార్పొరేటర్లుగా పదవుల నుంచి దిగిపోయిన ప్రజల్లో తమపై అదే గౌరవం సముచిత స్థానం ఉంటుందని అన్నారు నా పదవీకాలం అయిపోయిన మీ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు ఈ యొక్క సన్మాన కార్యక్రమానికి వచ్చిన కాలనీవాసులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు సన్మాన ముఖ్య అతిథులుగా అధ్యక్షుడు బాలు ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎన్.సిద్ధులు, ఆర్.రాజు, జయ భారతి కాలనీవాసులు పాల్గొన్నారు

## నూతన కమిషనర్ గా ఎన్.వసంత



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ గా ఎన్.వసంత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, రాజ్ కుమార్ ,సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,చింత శ్రీనివాస్ పాల్గొన్నారు .

-జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా ఎన్.వసంత
-మాజీ మేయర్ శాంతి కోటేష్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా

# జిలకర మురళి రాయల్ ఆధ్వర్యంలో అభినందన సభ

**-పద్మభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా నందమూరి బాలకృష్ణ కీ కువైట్ లో ఉన్న తెలుగు ప్రజలందరూ**
**-జిలకర మురళి రాయల్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు.**




మనప్రజాప్రతినిధి//కువైట్: గల్ఫ్ దేశమైన కువైట్ లో ఎన్టీఆర్ సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో జరిగిన హిందూపురం శ్యాసన సభ్యులు, కళామతల్లి బిడ్డ, పెద్దలు స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మభూషన్ పురస్కారం వచ్చిన సందర్భంగా జరిగిన అభినందన సభ కార్యక్రమం లో పాల్గొన్న జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మరియు గల్ఫ్ కాపు సంగం కువైట్ అధ్యక్షులు జిలకర మురళి రాయల్ ఈ సందర్బంగా కార్యక్రమం లో మురళి రాయల్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర కళారంగం లోను మరియు బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా ను మరియు మూడు సార్లు హిందూపురం శ్యాసన సభ్యులు గా తెలుగు ప్రజలకు నందమూరి బాలకృష్ణ చేసిన సేవలను కొనియాడిన జిలకర మురళి రాయల్ ఈ కార్యక్రమం లో గౌశ్రీ జిలకర మురళి రాయల్ ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షులు చుండు బాలరెడ్డయ్య మరియు వారి టీమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమనికి కువైట్ లోని ఎన్ఆర్ఐ టీడీపీ మరియు జనసేన పార్టీ నాయకులు తో పాటు పలు తెలుగు సేవా సంఘల నాయకులు మరియు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఎంతో మంది తెలుగు ప్రజలు సంతోషించారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసినా ఎమ్మెల్యే

మన ప్రజాప్రతినిధి/ మానకొండూర్: మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి -ఎవరికీ భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాయలన్నారు. మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ రిపోర్టర్ బత్తిని ఆంజనేయులు, అరికాంతపు అనిల్ రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

# జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డ్ మాజీ కార్పోరేటర్ రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త కార్యాలయంలో ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.





# అధికారులు సమయపాలన పాటిస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలి

నేరేడుచర్ల//మన ప్రజా ప్రతినిది: అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకి అందుబాటులో ఉండాలని మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు పూర్తిగా వసూళ్ళు చేయాలని, యల్ ఆర్ ఎస్ దరఖాస్తు లను పరిశీలించాలని, వార్డులలో శానిటేషన్ పనులు ప్రతి రోజు చేయాలని సిబ్బంది కి పలు సూచనలు చేశారు. అలాగే వార్డు అధికారుల విధి విధానాల గురించి అదనపు కలెక్టర్ తెలియజేసారుఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఇంచార్జ్ ఏ ఈ స్వాతి,ఆర్ ఐ యన్.సైదులు, శానిటరీ సూపర్వైజర్లు షేక్ జానీ,బి.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



-మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి,
-జిల్లాఅదనపు(రెవిన్యూ )కలెక్టర్ పి రాంబాబు

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల: జాతీయ బీసీ సంక్షేమ సంఘం. జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని నియమిస్తూ కోనరావుపేట మండల అధ్యక్షుడు కిసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా వీరబోయిన తిరుపతి యాదవ్ ,ఉపాధ్యక్షులుగా వంగల భూమేష్ గౌడ్, కార్యదర్శిగా బోయిన శ్రీనివాస్ ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాంమాట్లాడుతూ.. నోటికి 55 శాతం బీసీలకు ఇప్పటివరకు మంత్రిత్వ శాఖ లేదు, మరియు బీసీలకు ఎమ్మెల్యే స్థానాలకు ప్రత్యేక రిజర్వేషన్ స్థానాలు ఇప్పటివరకు లేవు, చట్టసభల్లో బీసీలు ఉన్నప్పుడే విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమ వాట తమకు దక్కే అవకాశాలు ఇప్పటికైనా సాధించుకుందాం అన్నారు. బీసీలంతా ఎకతాటిపైకి వచ్చి బీసీల హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్ రాములు పాల్గొన్నారు.



-ప్రధాన కార్యదర్శిగా వీరబోయిన తిరుపతి

# మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కి ఘన సత్కారం చేసిన దివ్యాంగులు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్, బూడిద సవితి గౌడ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా పదవి విరమణ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్ మరియు బూడిద సవిత గౌడ్ ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాసు గుప్తాని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నా దివ్యాంగులకు తన వంతు సహాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. పదవి ముఖ్యం కాదు ప్రజల మనసులో ఉండాలని వారన్నారు. నేను ఏ స్థాయిలో ఉన్న దివ్యాంగులకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని వారు తెలిపారు. అనంతరం మోనార్క్ దుర్గాప్రసాద్ మరియు సవిత గౌడ్ మాట్లాడుతూ మహమ్మారి కరోనా కష్టకాలంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ చేసిన సేవ ప్రతి దివ్యాంగుడుని మదిలో మెదులుతూనే ఉంటుందని అంతేకాకుండా దివ్యాంగుల ఆడపడుచుల పెళ్లిలకు వారి పుస్తె మెట్టలు మరియు వారి పెళ్లిలకు సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పుడు వారి బాగోలు పట్టించుకునే మొదటి వ్యక్తి శ్రీనివాస్ గుప్త అని గుర్తు చేశారు .వారు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ మా హృదయంలో జీవితాంతం నిలిచిపోతారని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అనుభవించాలని దివ్యాంగులు మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకురాలు రమ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద మేతరి లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఫ్రెండ్లీ పోలీస్ కు అద్దం పట్టేలా

మనప్రజాప్రతినిధి//చెన్నూర్: పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే భాదితుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహారిస్తూ, ఫ్రెండ్లీ పోలీస్ కు నిదర్శనంగా నిలుస్తున్నారు చెన్నూరు ఎస్సై వెంకటేశ్వర్ రావు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే ప్రతీ ఒక్కరి పట్ల తేడా చూపించకుండా కుర్చీ వేసి కూర్చోబెట్టి వివరాలు సేకరిస్తాడని, విధుల్లోనూ తనదైన శైలి ప్రదర్శిస్తాడని, కానిస్టేబుల్ స్థాయి నుండి నేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన మరో ఆరు నెలల్లో పదవీ విరమణ పొందాల్సిన ఉండగా, సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆయన కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించినప్పటికి, తన ఆది మూలాలను మరవకుండా సామాన్యులతో మమేకమై మర్యాదగా మసులుకుంటాడని, నేటికీ ఆయన సాధారణ జీవితాన్నే సాగిస్తూ, కింది స్థాయి పోలీస్ సిబ్బందిని ఎల్లవేళలా ప్రోత్సహిస్తాడని ఎస్సై వెంకటేశ్వర రావు తీరుపై తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం: నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి నాగారం మున్సిపాలిటీ 20వ వార్డు కి చెందిన రుద్రారం శివయ్య కి వైద్య ఖర్చుల నిమిత్తం రూపాయల 60000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ అన్నం రాజ్ సురేష్, మాదిరెడ్డి రాజి రెడ్డి, లింగం, షేక్ గౌస్ పాల్గొన్నారు

## పాలకవర్గానికి కేటీఆర్ సత్కారం



మనప్రజాప్రతినిధి//చెన్నూర్: ఇటీవలే పదవీ విరమణ పొందిన చెన్నూరు మున్సిపల్ చైర్మన్ దంపతులు అర్చనా రాంలాల్ గిల్డా, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజోద్దీన్ ను శుక్రవారం రోజున తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శాలువాలతో సత్కరించి మొమెంటో అందజేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, అందువలన నేడు చెన్నూరు ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల భరిలోనూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే ప్రజలు దీవిస్తారని కేటీఆర్ పాలకవర్గ నాయకులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వరంగల్ లో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు




మనప్రజాప్రతినిధి//వరంగల్: ఆర్యవైశ్యులకు కులదేవతగా కొలుసుకునే వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ రామన్నపేట లోని వాసవిమాత దేవాలయంలో వాసవి క్వీన్స్ వనిత క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో అమ్మవారికి , ప్రత్యేక పూజలు,అర్చన క్లబ్ ప్రెసిడెంట్ వందనపు బిందు, ట్రెజరర్ పబ్బ శ్వేత క్లబ్ సభ్యులు నిర్వహించారు. క్లబ్ జంజాం కరుణాకర్, ఉప్పుల మల్లికార్జున్ విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం 200 మంది పైగా బీద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేసారు. క్లబ్ సభ్యులు సంక అన్నపూర్ణ, ఇతర భక్తులు పాల్గొన్నారు.

## మాందాపూర్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//మాందాపూర్ :రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు మాందాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు గుండప్పాగారి నాగేష్ గారికి 60000/-వేల రూపాయల చెక్కును అందచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. సంగమేష్, నాయకులు,అనిల్ కుమార్.. బి. రాజు,బీరన్న, సంగన్న, భీమన్న,రామన్న, మరియు యువ నాయకులు అంజన్న,ఈశ్వర్, పాల్గొన్నారు

## సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాజన్నసిరిసిల్లజిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామం లో మీకోసం కార్యక్రమానికి ఇల్లంతకుంట ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రూరల్ సీఐ. మొగిలి హాజరయ్యారు ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించిరు ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ … ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని ప్రజలను కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఇందులో ఎస్సై కదిరి శ్రీకాంత్ గౌడ్ విపిఓ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులు




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్‌లి పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలు మరియు ఏ ఆర్ ఎస్సై లను శుక్రవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సర్వయ్య మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నిజాం అలీ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఆర్ ఎస్సై ఓం ప్రకాష్ మిశ్రా శుక్రవారం రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల సదుపాయాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు.అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ నీళ్ళు సుధాకర్,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు ఏసోబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం



రాజన్న సిరిసిల్ల జిల్లా //మనప్రజాప్రతినిధి : ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహించి విరమణ పొందిన కిషన్ రావును దంపతులను సన్మానించి వీడ్కోలు తెలిపిన ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ రమాకాంత్ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వాసిస్తున్న కిషన్ రావు పదవి విరమణ పొందగా శుక్రవారం ఆ దంపతులను, సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ పదవీ విరమణ సహజమేనని తాను ఇన్నేళ్లపాటు వివిధ పోలీస్ స్టేషన్లో విధులు బాధ్యతగా నిర్వహించి పదవి విరమణ పొందానానీ పేర్కొన్నారు, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో గత నాలుగేళ్లుగా విధులు నిర్వర్తించిన ఏ ఎస్ ఐ కిషన్ రావుకు దంపతులకు శ్రీనివాస్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమాకాంత్, మరియు పోలీస్ సిబ్బంది సన్మానించి సత్కరించి వీడ్కోలు పలికారు



## సహచరుల ఆపన్న హస్తం ద్వారా నాయకుని కుటుంబానికి అండగా నిలిచిన మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక తుంగతుర్తి నియోజకవర్గం:ఈరోజు శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలంచ మాజీ సర్పంచ్ కీ:శే లు శ్రీ బండారు మల్లయ్య గారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ గారి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరిని తమ వంతుగా అండగా ఉండాలనే సదుద్దేశంతో " సహచరుల ఆపన్న హస్తం " అనే వాట్సాప్ గ్రూపు ద్వారా మండల నాయకులు తమ వంతుగా జమ చేసిన నగదు 55,000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని నేడు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మన తోటి నాయకుని కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,రామాంజపురం మాజీ సర్పంచ్ సామ చంద్రారెడ్డి,ఇటుకులపాడు మాజీ సర్పంచ్ అల్లి సైదులు,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,పడాల రమేష్,అడ్లూరు కంటెస్టెడ్ యంపిటీసి గరిగంటి శంకర్,జాలోనిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బంటు బీరప్ప,మండల నాయకులు కడారి అంజయ్య,బంటు ఐలయ్య,పెరుమాండ్ల ఉషాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు మాదగోని దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాం



**-సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వల్ల రేకుల ఇల్లు దగ్ధం**

**బాధితులను పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**-బాధితులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

**-అర్బన్ మండలం ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని వినతి**

**-దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్ కలిగి రేకుల ఇల్లు దగ్ధం అవడంతో కుటుంబం రోడ్డున పడ్డారని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో బాకీ బిక్షపతి లక్ష్మీ శ్రీనివాస్ లకు చెందిన చిన్నపాటి రేకుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైందని అన్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు సిద్దిపేట అర్బన్ మండల తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు త్వరలోనే ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని అతిపెద్ద కుటుంబం బాకీ బిక్షపతి లక్ష్మీలది అని ఆ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి మరింత ఆర్థిక సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు ఫయాజుద్దీన్ మిట్టపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో క్యాలెండర్ ఆవిష్కరణ



మనప్రజాప్రతినిది//సిద్దిపేట:సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్ లో టీ.జే.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం సార్ గారు చేతుల మీదుగా సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, డివిజన్ కమిటీ సభ్యులు కేశవ్ రాజ్,సాయి, భిక్షపతి, కపిల్ రెడ్డి,సంతోష్, తిరుపతి, తెలంగాణ జనసమితి కో- కన్వీనర్ సుకురి ప్రవీణ్ తదితరులు ఇట్టి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పైసా ఫేక్ తమాషా దేఖ్

**-ఆ కార్యాలయంలో రిజిస్టర్ తిరే సపరేటు కాసుకోట్లు రిజిస్ట్రేషన్ పట్లు**
**-రిజిస్ట్రేషన్ ఏ టార్గెట్ అక్రమ వసూళ్ళే ద్యేయంగా చేసుకుని కోట్లు గడిస్తున్న సూర్యాపేట సబ్ రిజిస్టర్ ...?**
**-సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు...**
**-తలరాత బాగోలేక అప్పులపాలై ఉన్న భూమిని తనకా చేపించుకోవాలి అన్నా సమర్పించుకోవాల్సిందే...?**
**-ఆ కార్యాలయంలో అన్ని వున్న సమర్పించుకోవాల్సిందే రిజిస్ట్రేషన్ చేయాలి అంటే...?**
**-అమ్యామ్యాల మత్తులో సూర్యాపేట సబ్ రిజిస్టర్**
**-బ్రోకర్ల చేతిలో సూర్యాపేట సబ్ రిజిస్టర్**
**-పైసా ఫేక్ తమాషా దేఖ్ అన్నట్టుగా వ్యవహరిస్తున్న సబ్ రిజిస్టర్**






స్టేట్ బ్యూరో ప్రత్యేక కధనం పిబ్రవరి 1 మన ప్రజాప్రతినిధి:రిజిస్ట్రేషన్ ఏ టార్గెట్ అక్రమ వసూళ్ళే ద్యేయం గా చేసుకుని కోట్లు గడిస్తున్న సూర్యాపేట సబ్ రిజిస్టర్. సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది. సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రోజురోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది.డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసి పంపుతారు ఇక్కడ . సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తరని జిల్లాలో గుసగుసలు రిజిస్ట్రేషన్ కి వొచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇంతతంతు జరుగుతున్నా జిల్లాలో జాడ లేని అవినీతి నిరోధక శాఖ .కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే.. అయితే స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి డాక్యుమెంట్‌కు రూ.5000 లకు తగ్గకుండా వసూళ్లు చేస్తున్నారు. అదే నాన్ స్లాటింగ్ అయితే రూ.5000 వేల నుంచి రూ.15000 వేల వరకు వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతుండటంతో సబ్ రిజిస్ట్రార్ ఇక్కడ పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు బహిరంగ ఆరోపణలు...ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని అన్ని పత్రాలతో ప్రజలు వస్తున్నప్పటికీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం బ్రోకర్లు సూచించిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. నేరుగా వచ్చిన వారిని గంటల తరబడి కూర్చోబెట్టడంతో చివరకు వారు సైతం బ్రోకర్లను ఆశ్రయించాల్సి వస్తున్నది డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో సంబంధిత డాక్యుమెంట్ రైటర్ పేరు, ఎన్ని డాక్యుమెంట్లు నమోదయ్యాయో రాసుకుంటున్నారు. కార్యాలయం వేళలు ముగిసిన తర్వాత అధికారులు, సిబ్బంది వాటాలు తీసుకొని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల దందాకు అడ్డుకట్ట వేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ప్రజలే భూమి, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం నేరుగా కార్యాలయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రజలు కోరుతున్నారు.

( వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2 లో సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పర్సంటేజ్ ల పరంపర )




# రిటైర్ అయిన ఉద్యోగులతో వసూళ్లు?

**-కల్లూరు(ముత్తగూడెం) ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతోందో?**
**-ప్రైవేట్ గుమాస్తాలతో,రిటైర్ అయిన ఉద్యోగులతో వసూళ్ళు?**
**-ప్రతి వాహనం నుండి 500 నుండి 1000 వరకు వసూళ్ళు?**
**-రోజుకో 120000 వేలు వసూళ్లు?**







సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:ఖమ్మం జిల్లా కల్లూరు (ముత్తగూడెం) ఆర్ టి ఏ చెక్ పోస్ట్ వద్ద అసలేమీ జరుగుతుది.ఆర్టీవో దందా అంతా ఇంతా కాదని పలువురు ఆరోపిస్తున్నారు.సుమారుగా 10 మంది వరకు ప్రైవేట్ గుమస్తాలను,రిటైర్ అయిన ఉద్యోగులను అనాధికారికంగా కొలువులో పెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.తెలంగాణ నుండి ఆంధ్రా కు ఆంధ్రా నుండి తెలంగాణాకు వచ్చే ప్రతి గూడ్స్ వాహనం నుండి 500 నుండి 1000 వరకు రసీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని తెలుస్తోంది. పరిసర ప్రాంతాల్లో రైతులు పొలాలకు వెళ్ళు వచ్చే సమయంలో వారి వాహనాలు కూడా ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు రైతులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ప్రైవేటు గుమస్తాలు ఖమ్మం కరీంనగర్ ప్రాంతాల చెందిన వారిని గుమ్మస్తాలుగా నియమించుకొని,వారితో రోజుకు సుమారుగా 120000 నుండి 130000 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఇక్కడి అధికారులు మూడు నుంచి నాలుగు రోజులు నిరాటంకంగా విధులు నిర్వహిస్తున్నారు.డ్యూటీలో ఉన్న అధికారి నిద్రపోయిన సమయంలో ప్రవేట్ గుమస్తాలు వారి ఇష్టారాజ్యంగా వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలు అన్ని రోజులు అధికారులు విధులు నిర్వహించవచ్చా ? దీనిపై జిల్లా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఎందుకు స్పందించట్లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విధంగా విధులు నిర్వహిస్తూ ఉంటే ఆ శాఖ ఉన్నతాధికారులు ఏమి చర్యలు తీసుకోకుండా ఉండటానికి కారణం వారికి కూడా సంబంధిత ఆర్టీఏ చెక్ పోస్ట్ నుంచి లంచాలు అందుతున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇట్టి విషయమై ఏ.సి.బి.అధికారులకు కొందరు సమాచారం కూడా ఇచ్చినట్లు వదంతులు వినిపిస్తున్నాయి. ఏసీబీ అధికారులు స్పందించి కల్లూరు ఆర్టీఏ చెక్ పోస్ట్ లో జరుగుతున్న అక్రమ వసూళ్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు ముత్తగూడెం ప్రజలు, పరిసర ప్రాంత రైతులు వాహనదారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారువేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2

